# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA


ఆదివారం SUNDAY 1.6.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+ 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+ 32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 357 ‖ వెల (Price) రూ.8.00 | షష్ఠి

ఆదివారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-47. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: షష్ఠి రాత్రి 8-00 వరకు. నక్షత్రం: ఆశ్లేష రాత్రి 9-36 వరకు. వర్జ్యం: ఉదయం 10-09 నుంచి పగలు 11-47 వరకు. రాహుకాలం: సాయంత్రం 5-08 నుంచి సాయంత్రం 6-46 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 5-01 నుంచి సాయంత్రం 5-53 వరకు. అమృతకాలం: రాత్రి 7-58 నుంచి రాత్రి 9-36 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## 3 వేలు దాటిన కరోనా కేసులు



24 గంటల్లో ఏడుగురు మృతి

కేరళలో అత్యధికంగా 1,336 మంది బాధితులు

పాల్వంచలో ఒకరికి పాజిటివ్!

› 8

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



ఇంగ్లండ్‌లోని వార్విక్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పీడీఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# ఇండియా తెలంగాణ ఫస్ట్

"ఇదే మా విధానం"

దిగ్గజ కార్పొరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డలు సేవలందించడం మనందరికీ గర్వకారణం. తెలంగాణకు పెట్టుబడులు వచ్చి యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలి. అందుకోసం నా సర్వశక్తులూ ఉపయోగిస్త. పెట్టుబడులను ఆకర్షించడం, తెలంగాణలో మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా మా ప్రభుత్వం పనిచేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ నిరంతర కృషితో అంతర్జాతీయ కంపెనీలకు తెలంగాణ కొత్త చిరునామాగా మారింది.

- కేటీఆర్

- అధికారంలో లేకున్నా తెలంగాణ అభివృద్ధే మా అభిమతం
- రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు ఎల్లవేళలా ప్రయత్నిస్తా
- ఆటోమోటివ్ హబ్‌గా హైదరాబాద్ నగరాన్ని నిలబెట్టినం
- తెలంగాణలో పీడీఎస్ఎల్ కార్యకలాపాలను విస్తరించాలి
- ఇంగ్లండ్ వార్విక్ వర్సిటీలోని పీడీఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్ ప్రారంభోత్సవంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, మే 31 (నమస్తే తెలంగాణ): తాము అధికారంలో లేకున్నా తెలంగాణ అభివృద్ధే తమ అభిమతమని, ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తమ విధానమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. తెలంగాణకు పెట్టుబడులు వచ్చి యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలని, అందుకోసం తన సర్వశక్తులూ ఉపయోగిస్తానని పునరుద్ఘాటించారు. విదేశీ పర్యటనలో ఉన్న కేటీఆర్ శనివారం ఇంగ్లండ్ వార్విక్ యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన ప్రాగ్మటిక్ డిజైన్ › 2వ పేజీలో




## నేడు డాలస్‌లో తెలంగాణ సంబురం

› 2

- బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాలకు ముస్తాబు
- పెప్పర్ ఎరీనా ప్రాంగణం గులాబీమయం
- బ్రిటన్ నుంచి డాలస్‌కు బయల్దేరిన కేటీఆర్

# మళ్లీ మందు బాదుడు?

- మరోసారి ధరలు పెంచేందుకు సిద్ధమైన ప్రభుత్వం
- 15 శాతం పెంచుకోవచ్చన్న ధరల నిర్ణయ కమిటీ
- క్వార్టర్‌పై రూ.10 నుంచి 80 వరకు పెరిగే చాన్స్
- ఖజానాకు 3 వేల కోట్ల అదనపు ఆదాయం లక్ష్యం
- రెండు వారాల కిందటే అమల్లోకి స్పెషల్ ఎక్సైజ్ సెస్
- మల్లగుల్లాలు పడుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు
- లిక్కర్ వ్యాపారం చేస్తున్న ఎమ్మెల్యే మంత్రాంగం
- సీఎం దగ్గరికి చేరిన ఫైల్.. త్వరలో ఆమోద ముద్ర



హైదరాబాద్, మే 31(నమస్తే తెలంగాణ): మందుబాబులపై మరోసారి ధరల పిడుగు వేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నది. ధరలు పెంచి రెండు వారాలు గడవకముందే మళ్లీ అవే బ్రాండ్ల ధరలు పెంచటానికి రంగం సిద్ధం చేసినట్టు ఎక్సైజ్ శాఖ వర్గాలు తెలిపాయి. బ్రాందీ, విస్కీ, రమ్, వైన్, విదేశీ స్కాచ్ (ఐఎఫ్ఎమ్ఎల్) ధరలు 10 శాతం మేర పెంచేలా ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు సమాచారం. ఇది అమలైతే బ్రాండ్‌ను బట్టి క్వార్టర్ మీద రూ.10 నుంచి రూ.80 వరకు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. తద్వారా రేవంత్‌రెడ్డి సర్కారుకు ఆరు నెలల్లోనే మూడు సార్లు ధరలు పెంచిన రికార్డు దక్కనున్నది. ఫిబ్రవరిలో బీర్ ధరలు 15 శాతం పెంచిన ప్రభుత్వం, ఈ నెల 18న స్పెషల్ ఎక్సైజ్ సెస్‌ను అమల్లోకి తీసుకొచ్చి క్వార్టర్‌పై రూ.10, హాఫ్‌పై రూ.20, ఫుల్ బాటిల్‌పై రూ.40 చొప్పున పెంచిన సంగతి తెలిసిందే. ఆ షాక్ నుంచి తేరుకోకముందే మరోసారి 'మందు'బాదుడుకు సిద్ధమైనట్టు ఎక్సైజ్ శాఖలో చర్చ జరుగుతున్నది.

### డిస్టిలరీల ఒత్తిడికి తలొగ్గి..?

బీర్లు తయారుచేసే బ్రూవరీలకు బేసిక్ ధరలు పెంచినట్టే, తమకు కూడా బేసిక్ ధరలు పెంచాలని డిస్టిలరీలు, సప్లయ్ కంపెనీలు ప్రభుత్వాన్ని › 2వ పేజీలో




# విజేత.. సుచాత

› 10

## మిస్ వరల్డ్‌గా థాయ్ సుందరి

- సుచాత చువాంగ్‌శ్రీని ప్రపంచసుందరిగా ప్రకటించిన జ్యూరీ
- ఫస్ట్, సెకండ్ రన్నరప్‌గా ఇథియోపియా, పోలాండ్ భామలు
- హైదరాబాద్ వేదికగా పోటీపడిన 108 దేశాల సుందరీమణులు

# చుట్టూ గూఢచారులే!



## నెల లోనే 15 మంది అరెస్టు

- జాబితాలో యూట్యూబర్, జవాన్లు
- మొదలుకొని ఉద్యోగులు, విద్యార్థులు
- ఒక్కొక్కరుగా పట్టుబడుతున్న వైనం
- పాక్ ఐఎస్ఐకి ఇక్కడి నుంచే లీకులు!
- ముందుగా గుర్తించని కేంద్ర ప్రభుత్వం

### భద్రతా లోపాలు నిజమే: అమిత్ షా

పహల్గాం ఉగ్రదాడి ఘటనలో భద్రతాపరమైన లోపాలు జరిగిన మాట వాస్తవమేనని కేంద్రహోంమంత్రి అమిత్ షా ఏప్రిల్ చివరి వారంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో అంగీకరించారు. 'తప్పు జరగక పోయి ఉంటే మనం ఇక్కడ ఎందుకు కూర్చుంటాము? ఎక్కడో కొన్ని లోపాలు జరిగాయి. అవి ఏమిటో మనం కనిపెట్టాల్సి ఉన్నది' అని సమావేశంలో అమిత్‌షా వ్యాఖ్యానించినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి.

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మే 31 (నమస్తే తెలంగాణ): పహల్గాం ఉగ్రదాడికి సంబంధించి పాకిస్థాన్ గూఢచర్యం ఆనవాళ్లు దేశంలో ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. పాక్ ఐఎస్ఐకి గూఢచర్యం చేస్తూ.. భారత్‌కు సంబంధించిన కీలక సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలతో నెల రోజుల వ్యవధిలో కనీసం 15 మందిని భారత నిఘా వర్గాలు అదుపులోకి తీసుకొన్నాయి. నిందితులు రాజస్థాన్, మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్, గుజరాత్, పంజాబ్ తదితర రాష్ట్రాలకు చెందినవారుగా పోలీసులు గుర్తించారు. యూట్యూబర్, సీఆర్పీఎఫ్ జవాన్, ప్రభుత్వాధికారి, మెకానికల్ ఇంజినీర్, స్టూడెంట్, మసీదు ఇమామ్, సెక్యూరిటీ గార్డు, వ్యాపారి, టెకీ, హెల్త్ వర్కర్, సిమ్ కార్డులు › 6వ పేజీలో

# వాయుసేనకు నష్టం నిజమే!



యుద్ధ విమానాలను ఎన్ని కూలిపోయాయన్నది ముఖ్యం కాదు. ఎందుకు కూలాయన్నదే ముఖ్యం. మొదట్లో వ్యూహాత్మక తప్పిదాలు జరిగాయి. కానీ రెండు రోజుల్లోపే భారత యుద్ధ విమానాలు సుదూరంలోని పాకిస్థాన్ లక్ష్యాలపై క్షిపణి దాడులు చేసి తమ సామర్థ్యాన్ని ప్రదర్శించాయి.

- మన యుద్ధ విమానాలు ఎన్ని కూలాయనే దానికన్నా ఎందుకు కూలాయన్నదే ముఖ్యం
- మొదట్లో వ్యూహాత్మక తప్పిదాలు జరిగినయ్
- 'ఆపరేషన్ సిందూర్'పై సీడీఎస్ అనిల్ చౌహాన్

న్యూఢిల్లీ, మే 31: 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా భారత యుద్ధ విమానాలకు నష్టం జరగడం నిజమేనని భారత చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ అంగీకరించారు. ఎన్ని యుద్ధ విమానాలు కూలాయన్నది ముఖ్యం కాదని, ఎందుకు కూలాయన్నదే ముఖ్యమని ఆయన నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. సింగపూర్ షాంగ్రీ-లా చర్చలకు హాజరైన ఆయన శనివారం బ్లూమ్‌బర్గ్ టీవీకి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా చౌహాన్ మాట్లాడుతూ ఆరు భారత యుద్ధ విమానాలను కూల్చివేసినట్టు పాకిస్థాన్ చేస్తున్న వాదనను గట్టిగా తోసిపుచ్చారు. ఇందుకు సంబంధించిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ... 'ఎన్ని కూలాయన్నది ముఖ్యం కాదు. ఎందుకు కూలాయన్నదే ముఖ్యం' అని వ్యాఖ్యానించారు. యుద్ధ విమానాల సంఖ్య ఇక్కడ ముఖ్యం కాదని, ఏం తప్పులు జరిగాయన్నదే ముఖ్యమని ఆయన చెప్పారు. ఈ నష్టం జరిగిన తర్వాత భారత యుద్ధ విమానాలు రెండు రోజుల లోపే సుదూరంలోని పాకిస్థాన్ లక్ష్యాలపై క్షిపణి దాడులు చేసి తమ సామర్థ్యాన్ని › 6వ పేజీలో

# బీఆర్ఎస్‌పై కుట్రలు సాగవు

## జూన్ 2న తెలంగాణ భవన్‌లో పెద్ద ఎత్తున సంబురాలు

### కాళేశ్వరంపై హరీశ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్

- ఎన్నో ప్రతికూల పరిస్థితుల్లో బీఆర్ఎస్ ఆవిర్భవించింది
- కాంగ్రెస్, టీడీపీలకు దీటుగా కేసీఆర్ పార్టీ పెట్టారు
- వైఎస్, బాబు వంటి బలమైన నేతలను ఎదుర్కొన్నరు
- అలాంటి పార్టీ విలీనమని కొందరు కుట్ర చేస్తున్నరు
- రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తం
- పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలి
- మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి పిలుపు



హైదరాబాద్, మే 31 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్‌పై కొందరు వ్యక్తులు, కొన్ని రాజకీయ పార్టీల నాయకులు కుట్రలు చేస్తున్నారని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వారి కుట్రలు ఎన్నటికీ సాగవని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి హెచ్చరించారు. తెలంగాణ అంటే నక్సలైట్లు అన్న సందర్భంలో ఉద్యమ నేత కేసీఆర్ ఆనాడు పార్టీ పెట్టారని, అప్పటికే దిగ్గజ పార్టీలైన కాంగ్రెస్, టీడీపీలకు దీటుగా బీఆర్ఎస్‌ను స్థాపించి, వైఎస్సార్, చంద్రబాబు లాంటి బలమైన నాయకులను ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. ఎన్నో ప్రతికూల పరిస్థితుల్లో ఏర్పడి నిలిచి గెలిచిన బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తున్నారంటూ కొందరు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాటి కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా టీడీపీ ఆవిర్భవించిందని, › 3వ పేజీలో



# ఎస్సీలైనందుకే టాయిలెట్లు కడగాల్నా?

### రేవంత్, మంత్రులు కూడా అలాగే చేస్తున్నారా?

- విద్యార్థులే టాయిలెట్లు కడగాలనడం దారుణం
- సీఎంకు బానిసల్లా మంత్రులు దామోదర, భట్టి
- గురుకుల సొసైటీ కార్యదర్శి వర్షిణిని తొలగించాలి
- రేవంత్ పాలనలో పాతాళానికి గురుకులాలు
- కాంగ్రెస్ సర్కారుపై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నిప్పులు
- అలుగు వర్షిణికి జాతీయ ఎస్సీ కమిషన్ నోటీసులు

› 3

### • మోకాళ్లపై పత్తి రైతులు



జీవోటీ విత్తనాల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం గద్వాల కలెక్టరేట్ ఎదుట రైతులు నిరసనకు దిగారు. మోకాళ్లపై నిలబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతకుముందు పట్టణంలో రైతులు భారీ ర్యాలీ నిర్వహించారు.

### • మళ్లీ చెప్పల బారులు



ఈసారీ పంట సీజన్ ప్రారంభానికి ముందే ఎరువుల గోస మొదలైంది. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం ఆష్టా గ్రామంలో ఎరువుల కోసం ఇలా చెప్పల బారులు కనిపించాయి. 400 బస్తాల యూరియా స్టాక్‌కుగాను 150 మంది రైతులు ఎగబడ్డారు.


NECC National Egg Co-ordination Committee · Vencobb Chicken

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates


| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 74 | 110 | 191 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 132 | 218 |

Conditions Apply

Issued in the interest of consumers


# ఆయిల్‌పామ్ రైతులకు మోదీ షాక్

## క్రూడ్ ఆయిల్ దిగుమతి సుంకం భారీగా తగ్గించిన కేంద్రం



- 27.5 శాతం నుంచి 17.5 శాతానికి తగ్గించిన వైనం
- సుంకం తగ్గింపుతో ఆయిల్‌పామ్ రైతులకు తీవ్ర నష్టం
- టన్నుకు సుమారు 3-4వేల వరకు ధర తగ్గే అవకాశం
- ఓ వైపు పామాయిల్ సాగు ప్రోత్సహించాలంటూనే
- మరోవైపు రైతుల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

› 5

# టీచర్ల సర్దుబాటు రగడ

- సర్కారు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్న మెజార్టీ సంఘాలు
- ప్రభుత్వానిది అనాలోచిత చర్యేనంటున్న ఉపాధ్యాయులు
- ఆగస్టు-సెప్టెంబర్‌లో సర్దుబాటు చేయాలని డిమాండ్
- ఉత్తర్వులు సవరించి ప్రైమరీ స్కూళ్లను కాపాడాలని వినతి

› 7